## అభిప్రాయాలూ - సలహాలూ

దృశ్యకావ్యం కథలో కొత్తదనం లేకపోయినా కథనం చాలా ఆసక్తికరంగా, చివరంటా చదివించింది. చాలా చోట్ల దృశ్యాలు కళ్ళకు కట్టినట్లు వర్ణించారు.. రచయితకి అభినందనలు.

కదిరి లక్ష్మీనరసింహ మూర్తి

హైదరాబాదు

వేమూరి కృష్ణ గారి కథ వెరైటీగా వుంది. పౌరాణిక గాథల్లోని ఘట్టాలకి కథలు కూర్చడం ఒక ప్రక్రియ. ఇందులో కృష్ణగారు సఫలీకృతులయ్యారు.

అనుమోలు శ్రీకుమారి

సెంట్రల్ సిటీ, నెబ్రాస్కా

శ్రీధర గారి సీరియల్ ఆసక్తికరంగా సాగుతోంది. పాత్రల మధ్య సంభాషణలు చాలా సహజంగానే కాకుండా మంచి 'పంచ్' తో కూడి ఉంటున్నాయి. శ్రీధర గారు నాటికలు గానీ, సినిమాలకు మాటలు గానీ రాసేవారా? వారికి నా అభినందనలు.

ఎస్.వి.ఎస్. ఆనంద కుమార్

బాల్టిమోర్, మేరీలాండ్




చక్కటి, చిక్కటి పాటల రచయితగా మేమెరిగిన సిరివెన్నెల గారి వచన కవితల్ని పరిచయం చేస్తున్న మిమ్మల్ని అభినందించి తీరాలి. చలన చిత్ర రంగ ప్రవేశానికి ముందు వారు రాసిన వచన కవితలు చాలా ఆసక్తికరంగా వుంటున్నాయి. వాటిని మీరు అందంగా అందిస్తున్న తీరు బహు అభినందనీయం.

కంచి శాంతి సుధ

విశాఖపట్నం

జలంధర గారి వ్యాసాలు ఆలోచింపచేస్తున్నాయి. చాలా వాక్యాలు ఎందుకో అసంపూర్తిగా అనిపిస్తున్నాయి. అవి అచ్చుతప్పులేమో అనుకుంటున్నాము. మీరు ఇంతకు ముందు ప్రచురితమైన వాటిని పునర్ముద్రిస్తున్నారు కదా..అందువల్లనేమో..!

పువ్వాడ అరుణమణి

కొలంబస్, ఇండియానా

(పునర్ముద్రిస్తున్నా ఒరిజినల్ని యథాతథంగా మీ ముందు ఉంచుతున్నాము. కొన్ని చోట్ల మాకూ అలానే అనిపించింది . ఐనా ఒరిజినల్ని అలానే ప్రచురించాలన్న ఉద్దేశ్యంతో అవే వాక్యాలు పబ్లిష్ చేయడం జరిగింది. ఇక ముందు అలాంటి అనుమానాలు వస్తే రచయిత్రి గారిని సంప్రదించి సరిచూసుకోగలమని హామీ ఇస్తున్నాం -ఎడిటర్)

గోపి బూరుగు గారి 'వెల్ కమ్ టు అమెరికా' పొట్టచెక్కలయ్యేట్టు నవ్విస్తోంది. కార్టూనిస్ట్ గానే గాక చక్కటి హాస్య, వంగ్య రచయితగా గోపి గారు నిరూపించుకుంటున్నారు.

దాసరి రఘుకుమార్
హార్ట్‌ఫోర్డ్,కనెక్టికట్

గత సంవత్సరంగా సాగుతున్న డా.వేమూరి గారి 'అమెరికా అనుభవాల'కు మేము రెగ్యులర్ పాఠకులం. నాటి సంఘటనలు చదువుతుంటే మేమూ ఆ రోజుల్లోకి వెళ్ళినట్లే ఉంటోంది. వెంకటేశ్వర రావు గారూ..దయచేసి ఈ ఫీచర్ ని ఆపకండి..

బి.వి. సుదర్శన్
శాన్‌హోసె, కాలిఫోర్నియా

విదేశంలో తొలి రోజులు, నాన్నకు జేజే - కొత్తగా మొదలైన శీర్షికలు బావుంటున్నాయి.. ప్రతినెలా ఇన్ని శీర్షికలకి మేటర్ ఎలా పోగుచేస్తున్నారండీ బాబూ..!?

చేకూరి హరినాథ చౌదరి
రిచ్‌మండ్, వర్జీనియా

హిమబిందు గారి ఆవలి తీరం కేవలం ఆవేశపూరితంగానే కాక ఆలోచనా పూర్వకంగా కూడా ఉంది. తను ప్రతిపాదించిన అంశాలకి సరిపడా వాస్తవాల్ని, ఋజువుల్నీ చూపించడం ద్వారా తన పాయింట్ ని చాలా కన్విన్సింగా ప్రెజెంట్ చేశారు..

రావి శరశ్చంద్ర
ఒంటారియో, కెనడా